నర్సంపేటకు నర్సింగ్ కళాశాల మంజూరు

- బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే శ్రీకారం
- పనులు పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 12: నర్సంపేటకు నర్సింగ్ కళాశాల మంజూరైంది. సర్వాపురం శివారు దామెర చెరువు సమీపంలో నిర్మాణం చివరి దశలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. కాగా, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ సర్కారు హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు సహకారంతో నర్సంపేటకు మెడికల్ కళాశాలను మంజూరు చేయించారు. ఈ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల మంజూరైంది. రూ. 183 కోట్ల నిధులతో పనులు పూర్తి చేసుకొని మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రస్తుతం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలో కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పది నెలలుగా పనులు మందకొడిగా సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. 100 సీట్లతో మెడికల్ కళాశాల మంజూరు కాగా, ప్రస్తుతం 50 సీట్లకు కుదించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింగ్ కళాశాల కోసం భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు, బోధనేతర సిబ్బంది నియామకాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు.

జిల్లా ఆస్పత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనం

నెక్కొండ: ఆర్ఎంపీల నిరసనకు మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు, భీలావరంగల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన, పర్వతగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు

గ్రామీణ వైద్యుల నిరసన గళం

- ఆర్ఎంపీలపై దాడులు ఆపాలని డిమాండ్
- ఆందోళనకారులకు బీఆర్ఎస్ నేతల మద్దతు

నెక్కొండ/భీలావరంగల్/చెన్నారావుపేట/పర్వతగిరి, సెప్టెంబర్ 12: ఆర్ఎంపీలు, పీఎంపీలపై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని గ్రామీణ వైద్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. నెక్కొండలో బీఆర్ఎస్ నాయకులు, సీఐటీయూ నాయకులు గ్రామీణ వైద్యులకు మద్దతు తెలిపారు. అంబేద్కర్ కూడలిలో ఆర్ఎంపీలు ప్లకార్డులు చేతబూని ఆందోళన నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, ప్రభుత్వ వైద్యాధికారులు ఆర్ఎంపీలపై చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గుంటుక సోమయ్య, దొణికెన సారంగపాణి, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, మనుబోతుల మల్లయ్య ఉన్నారు. ఆందోళనలో ఆర్ఎంపీలు రమేశ్, శంకర్, రవి పాల్గొన్నారు. అలాగే, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల దాడులను నిరసిస్తూ ఆర్ఎంపీ భీలావరంగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా చెన్నారావుపేటలో ఆర్ఎంపీల అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో ఆర్ఎంపీలు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్సై రాజేశ్‌రెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ మురళీనాయక్ వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్, డివిజన్ కోశాధికారి జన్ను రమేశ్, జగన్, దేవేందర్ పాల్గొన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై ఐఎంఏ, డీఎంహెచ్‌వో దాడులను నిరసిస్తూ తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్వతగిరిలోని అల్లూరి సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు.

సంగెం: డీటీ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్ఎంపీలు

అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల అధ్యక్షుడు జీ ఏకాంబ్రం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ కమిటీ సభ్యులు డాక్టర్ రాజశేఖర్, సాంబారు లింగమూర్తి, దొమ్మటి లక్ష్మీనారాయణ, శ్రీధర్, వాసు, మనోహరస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాడులు వెంటనే నిలిపివేయాలి..

సంగెం/గీసుగొండ: గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గండ్రకోటి రవి డిమాండ్ చేశారు. దాడులను ఆపి, ఆర్ఎంపీలకు శిక్షణ ఇప్పించాలని కోరుతూ ఆర్ఎంపీల సంఘం సభ్యులు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ సభ్యులు, వైద్యాధికారులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రవి ఆవేదన వ్యక్తం చేశారు. క్వాలిఫైడ్ డాక్టర్లు ప్రజలకు అందుబాటులో లేనందునే తాము తరతరాలుగా వైద్యసేవలు అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్ఎంపీలకు శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఆవునూరి రాజు, గోనె కుమారస్వామి, లక్ష్మీనర్సయ్య, సురేశ్, వేల్పుల సంపత్, మడత కుమారస్వామి, కలకొండ దేవేంద్రాచారి, ధర్మారెడ్డి, కె.శ్రీనివాస్, శాగంటి సురేశ్ పాల్గొన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలపై దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్, సీఐకి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మండల అధ్యక్షుడు ముంద్రాతి కైలాసం, కార్యదర్శి శివప్రసాద్, రవీందర్, రాజిరెడ్డి, రాజేశ్వర్‌రావు, నర్సింహస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ సత్య శారద, సీపీ అంబర్ కిశోర్ ఝా

నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ సత్య శారద, సీపీ అంబర్ కిశోర్ ఝా

భీలావరంగల్, సెప్టెంబర్ 12: గణపతి నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్య శారద, వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో గణేశ్ నిమజ్జనంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, ఫిషరీస్, జీడబ్ల్యూఎంసీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. శానిటేషన్‌తోపాటు లైటింగ్, తాగునీటి సౌకర్యం, క్రేన్ల ఏర్పాటుతో సిద్ధంగా ఉండాలన్నారు. టోల్‌ఫ్రీ నంబర్లు 7901628362, 9154252936 నంబర్లు అందుబాటులో ఉంచామని, ఇబ్బందులుంటే ఫిర్యాదు చేయాలన్నారు. సమీక్షలో డీసీపీ షేక్ సలీమా, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

శ్మశాన వాటిక పరిశీలన

సంగెం, సెప్టెంబర్ 12: మొండ్రాయి శ్మశాన వాటికను జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి గురువారం పరిశీలించారు. గ్రామం నుంచి వైకుంఠధామం వరకు రోడ్డు సరిగ్గా లేదని, శ్మశాన వాటికలో కరెంటు సదుపాయం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన శ్మశాన వాటికను పరిశీలించారు. కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. రాంరెడ్డి వెంట ఎంపీడీవో కాసర్ల రవీందర్ ఉన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీఎల్పీవో రాజీవ్‌కుమార్

పారిశుధ్య పనులపై నిరక్ష్యం వద్దు

దుగ్గొండి, సెప్టెంబర్ 12: గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని డీఎల్పీవో కె.రాజీవ్‌కుమార్ కోరారు. దుగ్గొండి మండలం చలపర్తిని వారు తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం పల్లెప్రగతి, శానిటేషన్, నర్సరీ, డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగ్ యార్డులో తడి, పొడి చొత్తను వేరు చేసి వర్మీకంపోస్టు ఎరువును తయారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో మోడం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి పులి కావ్య, ఫీల్డ్ అసిస్టెంట్, జీపీ సిబ్బంది ఉన్నారు.

PUBLIC NOTICE

Under the instruction of my client Nirudyoga Nivarana Foundation (regd year 2022) Address: H.No.6-81-1/2 Saroornagar, Ameerpet, Hyderabad rep by Its president K. Ravi Varma, It is to inform all the general in public that, 1) Bhukya Sudheer, S/o. Ravi, Post: Warangal District Manager, R/o. H.No. 3-24 Jangalapally Thanda, Narsampet, Muthojipet, Warangal, 2) Mood Sandeep, S/o. Venkanna, Post Joint Secretary, R/o. Gudur Village, Govindhapur, Apparajupally, 3) Tejavath Arun Kumar, S/o.Manaya, Post Hyderabad District Manager, R/o. Chandrugudem, Gudur, Mahabubabad District, are already removed their membership and Discharged their designation and posts on 01-08-2024 in my cllent's organization, and hereinafter the above said persons are no way concern with my client's organization. If any bodies have any claim, it may be treated as null and void and not binding on my client organization.

Hence this publication

Sd/- **KONGARA ANIL KUMAR**
HIGH COURT ADVOCATE,
H.No. 1-1-1110/1, Fathimanagar,
Kazipet, Hanamkonda.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

కాశీబుగ్గ, సెప్టెంబర్ 12: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజులు సెలవు ఇస్తున్నట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుంచి మంగళవారం వరకు సెలవులు ఉన్నాయని, బుధవారం నుంచి మార్కెట్‌లో యథావిధిగా కార్యకలాపాలు జరుగుతాయన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 12: బంజారా భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేయడంపై నర్సంపేట డివిజన్ గోర్ బంజారా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గిరిజనులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నర్సంపేట డివిజన్ గోర్ బంజారా బాధ్యులు బానోత్ శంకర్‌నాయక్, బానోత్ లక్ష్మణ్‌నాయక్, పద్మాబాయి, భూక్యా గోపాల్‌నాయక్, రవి, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు రెన్యువల్ చేసుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12: కోనాపురం, అక్కల్‌చెడలోని దివ్యాంగులు తమ బస్‌పాస్‌లను రెన్యువల్ చేసుకోవాలని టీఎస్ ఆర్టీసీ అధికారులు కోరారు. శుక్రవారం కోనాపురం, అక్కల్‌చెడలోని జీపీల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

నేడు వాగ్దేవిలో ప్రాంగణ నియామకాలు

భీలావరంగల్, సెప్టెంబర్: బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ నియామకులు చేపట్టనున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ రాజు చింతకింది తెలిపారు. వ్యాడ్రంట్ రిసోర్స్, టెక్ మహీంద్రా, క్యూ కనెక్ట్, సాఫ్టపాత్ వంటి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేస్తారని పేర్కొన్నారు. 2020 నుంచి 2024 వరకు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు హాజరు కావొచ్చని సూచించారు.

శాకంబరీ అలంకరణలో గణనాథుడు

కాశీబుగ్గలో విఘ్నేశ్వరుడిని శాకంబరీగా అలంకరించి దీపాలాంకరణలో పాల్గొన్న కాలనీ మహిళలు

కాశీబుగ్గ/పోచమ్మమైదాన్/రాయపర్తి/వర్ధన్నపేట/మట్టెవాడ, సెప్టెంబర్ 12: వరంగల్ 19వ డివిజన్‌లోని ది కాశీబుగ్గ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గణనాథుడిని కూరగాయలతో శాకంబరీగా అలంకరించారు. అలాగే, దీపాలంకరణ, నవగ్రహ ఆరాధన నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెట్టు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పోతు నాగిరెడ్డి, కార్యదర్శి బొల్లిగొడ్డు శ్రీధర్, కోశాధికారి బేతి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కంది రవీందర్‌రెడ్డి, రాయపురి కృష్ణమూర్తి పాల్గొన్నారు. పోచమ్మమైదాన్, ఎల్‌బీనగర్, కొత్తవాడ, దేశాయిపేట, తిలక్‌రోడ్డు, లోతుకుంట, ఆటోనగర్‌లో గణనాథులు పూజలు అందుకుంటున్నారు. ఎల్బీనగర్‌లోని తారకరామ వీధిలో స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్కాలర్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్రాజం దంపతులు, యూత్ అసోసియేషన్ సభ్యులు ఆకెన వెంకటేశ్వర్లు, గాదె భిక్షపతి, గోరంటల రాజేశ్, ఆకెన రవి, కిరణ్, బండారి నరేశ్, పెండెం కార్తీక్, మామిడాల బాలకృష్ణ, శ్రీనివాస్, అక్బర్ పాల్గొన్నారు. కొత్తవాడలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేశాయిపేటలోని లక్ష్మీ మెగా టౌన్‌షిప్‌లో కొండపర్తి స్వప్న బృందంతో ఆర్కెస్ట్రా ప్రదర్శన నిర్వహించారు. నాసం సరిత-మోహన్ అన్నదానం చేశారు. రాయపర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీల సారథ్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో రామలింగేశ్వర, లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల ప్రాంగణంలో అన్నదానం చేశారు. వరంగల్ పాపయ్యపేటలో శ్రీకుంటి వీరభద్రయ్య దేవస్థానంలో శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాస్యం శశికళాదేవి, రామ్మోహన్‌స్వామి, దాస్యం స్నిగ్ధాదీపక్ అన్నదానం చేయగా, కల్యాణి-కిరణ్‌కుమార్ నేతృత్వంలో భక్తుకు లడ్డూ ప్రసాదం అందించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

చెన్నారావుపేట/ఖానాపురం/వర్ధన్నపేట/కరీమాబాద్, సెప్టెంబర్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జేడీ లక్ష్మీనారయణ స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలని జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డి అన్నారు. చెన్నారావుపేటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జేడీ ఫౌండేషన్, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు గురువారం టీషర్ట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మనుపాటి పాపమ్మ, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్, సెక్రటరీ ననుమాస కరుణాకర్, ఇంద్రసేనారెడ్డి, సంకటి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఖానాపురం మండలం దబీర్‌పేట జడ్పీహెచ్ఎస్, పీఎస్, రాంనగర్ టీడబ్ల్యూపీఎస్ విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ పింగిళి కవిత టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు వెంకట్రాం, లక్ష్మయ్య, సౌజన్య, కృష్ణమూర్తి, కిష్టయ్య, రాజశేఖర్, భాస్కర్, లింగారెడ్డి, లింగమూర్తి, మదన్, సుధాకర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందకు చెందిన ఇద్దరు దివ్యాంగులకు ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బ్యాటరీ ట్రైసైళ్లు అందజేశారు. కరీమాబాద్ ఎస్ఆర్ఆర్‌తోటలోని ప్రభుత్వ పాఠశాలలో వలబోజు శ్రీనివాస్-ఉమ దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులను 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురం: విద్యార్థులతో జేడీ ఫౌండేషన్ బాధ్యులు

వర్ధన్నపేట : వెంకటేశ్వర్లును అభినందించిన సిబ్బంది

మండల ప్రత్యేక అధికారిగా వెంకటేశ్వర్లు

వర్ధన్నపేట/పర్వతగిరి, సెప్టెంబర్ 12: వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారిగా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకుడు వీ వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో, కార్యదర్శులు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, పర్వతగిరి మండల ప్రత్యేక అధికారిగా ఎం నీరజ బాధ్యతల స్వీకరించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గీసుగొండ, సెప్టెంబర్ 12: పేక ఆడుతున్న 9 మందిని గురువారం రాత్రి పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో పేక ఆడుతున్నట్లు సమాచారం అందిందని, వెంటనే సోదాలు నిర్వహించి ఎండీ షకీల్, కొత్త మధు, ప్రసాద్, సంపత్, శ్రీకాంత్, రాజు, రాజేశ్, హరీశ్, అమర్‌ను అరెస్ట్ చేశామన్నారు. వారి నుంచి రూ. 20,110 నగదు, నాలుగు మొబైళ్లు, 5 బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు. నర్సంపేటలో గురువారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై కళాకారులు ప్రదర్శన, ఆట పాటలతో అవగాహన కల్పించారు. తమ పిల్లలకు ఎలాంటి అలవాట్లు ఉన్నాయో విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. చెడు వ్యసనాల వల్ల పిల్లల జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. తాళ్ల సునీల్, యోచన, పడిదెం రాజేందర్, రవీందర్ పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

సంగెం, సెప్టెంబర్ 12: మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు మునుకుంట్ల మోహన్, అధ్యక్షుడు బొడ్డుపెల్లి వెంకట్రాజం, ప్రధాన కార్యదర్శి బర్ల యువరాజ్, బొడ్డుపెల్లి రాములు, బోగి రవి, పాణి పాల్గొన్నారు.

'దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్న రాహుల్'

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు

గిర్మాజీపేట, సెప్టెంబర్ 12: విదేశీ పర్యటనలో భారత దేశ కీర్తిప్రతిష్టలను దెబ్బతీసేలా కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ వ్యవహరించడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ విమర్శించారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ వరంగల్‌చౌరస్తాలో బీజేపీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రిజర్వేషన్ల రద్దుకు తెరలేపుతున్నారని, భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్ సమావేశం నిర్వహించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. అప్పుడు నెహ్రూ, ఇందిరాగాంధీ నేడు రాహుల్ ఎస్సీ, ఎస్టీ, బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తన పార్టీ సిద్ధమని మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా ప్రకటించడం మూర్ఖత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యలను రాహుల్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీశ్, రత్నం సతీశ్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రంజిత్, కనుకుంట్ల రంజిత్, రఘునాథరెడ్డి, వెంకట్, దీన్‌దయాళ్, కుమార్ యాదవ్, వెంకట్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

రాజు(ఫైల్)

పర్వతగిరి, సెప్టెంబర్ 12: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన చింతనెక్కొండలో జరిగింది. ఎస్సై ప్రవీణ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఏడెల్లి రాజు(40) మూడు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ నెల 6న రాత్రి ఇంట్లో ఉన్న సమయంలో కడుపు నొప్పి భరించలేక గడ్డి మందు తాగాడు. తల్లి పూలమ్మ, భార్య రజిత స్థానికుల సహకారంతో అతడిని అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు జీపీల వారీగా ఓటరు జాబితా విడుదల

భీలావరంగల్, సెప్టెంబర్ 12: జిల్లాలో గ్రామ పంచాయతీల వారీగా తయారు చేసిన ఫొటో ఓటరు జాబితాను శుక్రవారం విడుదల చేయనున్నట్లు జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో వార్డుల వారీగా జాబితాను ప్రదర్శిస్తారని, ఓటరు జాబితాను చూసుకొని అభ్యంతరాలుంటే ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

విదేశాల్లో ఉన్నత విద్య కోసం దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, సెప్టెంబర్ 12: విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఎస్సీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నదని, అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. www.nosmsje.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను విడుదల చేయాలి

అరెస్ట్‌ను ఖండించిన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

గిర్మాజీపేట, సెప్టెంబర్ 12: సైబరాబాద్ సీపీ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు మిగతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకుల అరెస్ట్‌ను తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తీవ్రంగా ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాలని గురువారం డిమాండ్ చేశారు. ఎంత అణగదొక్కాలని చూస్తే ఉద్యమంలా అంతే పైకి తిరిగి వస్తామని హెచ్చరించారు. ఇంతటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మున్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు.

వివరాలు వెల్లడిస్తున్న వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్

10 కిలోల వెండి పట్టీల పట్టివేత

గిర్మాజీపేట, సెప్టెంబర్ 12: వరంగల్ రైల్వే స్టేషన్ ఎదుట 10 కిలోల వెండి కాళ్ల పట్టీలను పట్టుకున్నట